రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలి

కృపా ఆనంద్‌బాగ్ అపార్టుమెంట్స్ కాలనీలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ శ్రవణ్

మల్కాజిగిరి, మార్చి 10: రోడ్ల నిర్మాణంలో నాణ్యతను పాటిలించాలని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ సూచించారు. ఆదివారం కృపా ఆనంద్‌బాగ్ అపార్టుమెంట్స్ కాలనీలో రూ.50లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కార్పొరేటర్ శంకుస్థాపన చేశారు.

గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా రాజుగౌడ్

మల్లాపూర్, మార్చి 10: మల్లాపూర్ గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా మల్లికార్జున్‌నగర్ కాలనీకి చెందిన మక్తాల బాలరాజుగౌడ్‌ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షునిగా బుడిగె బాలయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శిగా దంతూరి కిషన్‌గౌడ్, డైరెక్టర్లుగా ఎ. ధనుంజయగౌడ్, టి. యాదగిరిగౌడ్‌ను ఎన్నుకున్నారు. అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్ మాట్లాడుతూ గీత పారిశ్రామిక సహకార సంఘం సభ్యుల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు.

కాలనీల అభివృద్ధికి నిధులు కేటాయిస్తాం..

- కమ్యూనిటీహాల్ షెడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే
- సమస్యలు పరిష్కరించాలని 'బండారి'కి వినతి

చర్లపల్లి, మార్చి 10: నియోజకవర్గ పరిధిలోని కాలనీల సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డ జీఆర్‌రెడ్డి కాలనీలో కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కమ్యూనిటీహాల్ షెడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం కాలనీవాసులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని సన్మానించారు. అనంతరం చర్లపల్లి డివిజన్ కుషాయిగూడలోని పొచమ్మ ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు రామారావు, పావనీమణిపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు మహిపాల్‌రెడ్డి, కుమార్‌స్వామి, కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు సామ శివారెడ్డి, జగన్‌మోహన్‌రావు, నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

చర్లపల్లి డివిజన్ శివసాయినగర్ ఫేజ్-3లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని శివసాయినగర్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ ప్రతినిధి పద్మారెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి

అంబేద్కర్ ఆశయ సాధన కోసం అన్ని వర్గాలు కృషి చేయాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డ బీజేఆర్‌నగర్ కాలనీలో జ్ఞాన మాల కార్యక్రమంలో భాగంగా జ్యోతిరావు పూలే, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులతో కలిసి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు.

శ్వేత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

ఆస్ట్రేలియాలో హత్యకు గురైన ఏఎస్‌రావునగర్ డివిజన్‌కు చెందిన శ్వేత కుటుంబాన్ని ఆదివారం ఎమ్మెల్యే లక్ష్మారెడెడ వారి నివాసానికి వెళ్లి పరామర్శించి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్వేతను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఆయన వెంట డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుమార్ స్వామి, సతీష్‌రెడ్డి, రహీం పాల్గొన్నారు.

చర్లపల్లి: జమ్మిగడ్డ జీఆర్‌రెడ్డి కాలనీలో కమ్యూనిటీహాల్ షెడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

రంజాన్ తోఫాల పంపిణీ

మల్లాపూర్: రంజాన్ పండుగను సందర్భంగా మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ కలర్స్ ఫంక్షన్ హాల్‌లో ఉప్పల్ నియోజకవర్గం ముస్లిం మైనార్టీ ఇన్‌చార్జి ఎంకె. బద్రుద్దీన్ ఆధ్వర్యంలో ఇనాయ చారిటబుల్ ట్రస్టు సహకారంతో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మాజీ హోమంత్రి మహ్మద్ అలీ, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిలు సుమారు 500మంది నిరుపేద మహిళలకు నెలకు సరిపడా రంజాన్ తోఫాతో పాటు సరుకులను పంపిణీ చేశారు.

మౌలిక వసతులు కల్పిస్తాం: ఎమ్మెల్యే



ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న ముస్లిం బస్తీ నాయకులు

మల్కాజిగిరి, మార్చి 10: ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం బోయిన్‌పల్లి క్యాంప్ కార్యాలయంలో మల్కాజిగిరి డివిజన్‌లోని ముస్లిం బస్తీలో సదుపాయాలు కల్పించాలని కోరుతూ ఎమ్మెల్యేకు నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ బస్తీలో సీసీ రోడ్లు, పవర్ బోర్ రిపేర్ చేయిస్తామని అన్నారు. అధికారులతో అన్ని కాలనీలు, బస్తీల్లో సర్వే చేయించి సమస్యలను గుర్తిస్తామన్నారు. నిధులు మంజూరైన వెంటనే అభివృద్ధిపనులను ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్, జలీల్, ఖాదిర్, మక్బుల్, ఇబ్రహీం, ఖలీల్, వాహీద్, శ్రీకాంత్, సతీష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

నేరేడ్‌మెట్: వినాయక నగర్ డివిజన్‌లో నెలకొన్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఆదివారం వినాయకనగర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, కాలనీవాసులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందించారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ఆయా శాఖల అధికారులతో మాట్లాడి వెంటనే సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు రంపె చంద్రమౌలి తదితరులు పాల్గొన్నారు.

రామలింగేశ్వరుడికి అన్నాభిషేకం

- స్వామివారికి మహన్యాస రుద్రాభిషేకం
- ఘనంగా విమాన రథోత్సవం
- భక్తులతో సందడిగా ఆలయం

కీసరగుట్టలో రామలింగేశ్వర స్వామికి గర్భాలయంలో అన్నాభిషేకం

కీసర, మార్చి 10: శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామికి గర్భగుడిలో వేదపండితులు ఆదివారం స్వామివారికి అన్నాభిషేకం నిర్వహించారు. ఇందులో భాగంగా మహన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని కూడా నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ నాగలింగంశర్మ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో కీసరగుట్టకు చేరుకొని క్యూలైన్లలో స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. అదేవిధంగా శనివార రాత్రి కీసరగుట్టలో స్వామివారి విమానరథోత్సవాన్ని నిర్వహించారు. ప్రత్యేకంగా తయారుచేసిన విమాన రథోత్సవాన్ని చక్కగా అలంకరించి స్వామివారిని బ్యాండు మేళాలతో పోలీసుబందోబస్తు మధ్య ఊరేగింపుగా చేశారు. భక్తులందరు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు అన్నదానం చేశారు.

స్వామివారి విమానరథోత్సవంలో పాల్గొన్న భక్తులు

వైభవంగా శ్రీనివాసుడి కల్యాణం

ఆలయంలో శ్రీనివాసుడి కల్యాణోత్సవ వేడుకలు

నేరేడ్‌మెట్, మార్చి 10: ఆనంద్‌బాగ్ చౌరస్తాలోని శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుడి కల్యాణం ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకటరమణా చార్యులు, అర్చకులు తులసి వెంకటరమణా చార్యులు ఉత్సవమూర్తులను పట్టువస్త్రాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి, మేళ తాళాలు, భాజా భజంత్రీలు, వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారు. ఈ కల్యాణోత్సవంలో సుమారు 20 జంటలు పాల్గొన్నారు. కల్యాణంలో పాల్గొన్న భక్తులకు దేవాలయ కార్యనిర్వహణాధికారి ఏ.రవీంద్ర రెడ్డి, క్లర్క్ సుధాకర్ సంద్ర తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు వేణు, వరదరాజులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీలక్ష్మీనర్సింహ స్వామి అఖండ జ్యోతికి పూజలు

ఘట్‌కేసర్,మార్చి10: నగరంలోని బర్కత్‌పుర నుంచి బయలుదేరిన యాదాద్రి శ్రీలక్ష్మీ నర్సింహ స్వామి అఖండ జ్యోతికి ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రజలు,ప్రజా ప్రతినిధులు, చైర్‌పర్సన్ ముల్లి పావనీ జంగయ్య యాదవ్, మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం.ముత్యాలు యాదవ్,కౌన్సిలర్ కె.మల్లేష్, భక్తులు ఉత్సవ విగ్రహాలకు మంగళ హారతి ఇచ్చి కొబ్బరి కాయను కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పూజారులు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి

సూర్యనగర్‌లో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించిన మహిళలు

మల్కాజిగిరి, మార్చి 10: సావిత్రిబాయి పూలే చిరస్మరణీయురాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేటర్ మాజీ కో ఆప్షన్ సభ్యురాలు గొట్టిముక్కల జ్యోతిగౌడ్ అన్నారు. ఆదివారం ఓల్డ్ అల్వాల్ సూర్యనగర్ కాలనీలో సామిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

చర్లపల్లి: కమలానగర్‌లోని తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి ఆధ్వర్యంలో సావిత్రభాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ప్రతినిధులు

చర్లపల్లి: జనవిజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో కుషాయిగూడలో సావిత్రభాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్

డాక్టర్ ఏఎస్‌రావు సేవలు చిరస్మరణీయం

విద్యార్థులకు అవార్డులు అందజేస్తున్న శాస్త్రవేత్త డాక్టర్ డి.శైలజ తదితరులు

చర్లపల్లి, మార్చి 10: డాక్టర్ ఏఎస్‌రావు దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ శాస్త్రవేత్త డాక్టర్ డి.శైలజ పేర్కొన్నారు. ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని అణుపురం కాలనీలోని హోమిజే బాబా కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం ఏఎస్‌రావు అవార్డు కౌన్సిల్ మూడో వార్షిక అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.అనంతరం డాక్టర్ ఏఎస్‌రావు అవార్డు కౌన్సిల్ అధ్యక్షుడు ప్రొఫెసర్ నాగేశ్వర్ రావు ప్రసగించారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు రామారాజు, డాక్టర్ జీఎస్‌వీఆర్‌కే.చౌదరి, డాక్టర్ ఎంఎస్.మహేంద్రలతో పాటు సీనియర్ సిటిజన్ సంక్షేమ సంఘం ప్రతినిధులు, ఏఎస్ రావునగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు, కాలనీవాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నర్సింహనగర్ కాలనీలో కార్పొరేటర్ పర్యటన

కాలనీలో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న కార్పొరేటర్ జె. ప్రభుదాస్

మల్లాపూర్, మార్చి 10: మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ న్యూ నర్సింహనగర్ కాలనీలో డ్రైనేజీ ఓవర్ ఫ్లో, తాగునీటి సరఫరా సమస్యలను పరిష్కరించాలంటూ కాలనీవాసులు కార్పొరేటర్ జె. ప్రభుదాస్‌కు విన్నవించారు. ఆదివారం ఆయన జలమండలి అధికారులతో కలిసి కాలనీలో పర్యటించి డ్రైనేజీ, తాగునీటి సరఫరాపై కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు. వెంటనే ఆయన సమస్యలను పరిష్కరించాలంటూ జలమండలి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ వేణుగోపాల్, కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్, రమేశ్‌గౌడ్, సంతోష్, రాము, తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ విజేతలకు బహుమతుల ప్రదానం

గెలుపొందిన జట్లతో కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, నెమలి అనిల్

మల్లాపూర్, మార్చి 10: మహా శివరాత్రిని పురస్కరించుకొని మల్లాపూర్ శాంతి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన చాందిని (సర్కిల్) క్రికెట్ టోర్నమెంట్స్ విజేతలకు ఆదివారం బహుమతుల ప్రదానం చేశారు. ఈ పోటీల్లో 36 జట్లు పాల్గొనగా ఫైనల్ మ్యాచ్‌లో శాంతి యూత్ క్లబ్, కల్యాణ్ బాయ్స్ జట్టు తలపడగా కల్యాణ్ బాయ్స్ జట్టు విజేతగా నిలిచింది. బహుమతుల ప్రదాన కార్యక్రమానికి కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి,నెమలి అనిల్ హాజరై విజేత కల్యాణ్ జట్టుకు రూ.15000, రన్నర్ శాంతి యూత్ క్లబ్‌కు రూ.5000 అందజేశారు.

పార్కు స్థలం కాపాడాలని ఆందోళన

పార్కు స్థలాన్ని కాపాడాలని ఆందోళన చేస్తున్న కాలనీవాసులు

మేడ్చల్, మార్చి 10 : పార్కు స్థలం కబ్జాకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని పారిశ్రామివాడలో ఉన్న సాయి శ్రీ నిలయ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కాలనీవాసులు ఆదివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాలనీవాసులు మాట్లాడుతూ 873, 882 సర్వే నంబర్లలోని 13 ఎకరాల్లో 2010లో జరిగిన వెంచర్‌లో 1970 గజాల స్థలాన్ని పార్కుకు కేటాయించారని,ఆ స్థలంలో బోర్డు కూడా మున్సిపాలిటీ అధికారులు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అయితే మూడు రోజుల క్రితం అందులో నుంచి 400 గజాల స్థలాన్ని ఆక్రమించుకున్నారని ఆరోపించారు. ఈ విషయమై మున్సిపాలిటీ అధికారులకు తాము ఫిర్యాదు చేస్తే పరిశీలించి వెళ్లారన్నారు. 400 గజాలతో పాటు మిగితా స్థలం కూడా కబ్జాకు గురికాక ముందే అధికారులు స్పందించి కోరారు. వెంటనే పార్కు స్థలాన్ని మున్సిపాలిటీకి రిజిస్ట్రేషన్‌కు చేసి ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

1570 గజాల స్థలాన్ని కేటాయించాం..

సాయి శ్రీ నిలయ వెంచర్‌లో పార్కు కోసం 1570 గజాల స్థలాన్ని కేటాయించామని వెంచర్ ప్రతినిధులు తెలిపారు. కాలనీవాసులు ఆందోళన చేస్తున్న సందర్భంగా వారు వివరణ ఇచ్చారు. ఆ స్థలాన్ని మున్సిపాలిటీకి రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఇందుకోసం ఏర్పాట్లు చేశామని, త్వరలో ఆ స్థలం రిజిస్ట్రేషన్ ఇస్తామని చెప్పారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

మేడ్చల్ రూరల్, మార్చి 10: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జాయింట్ కలెక్టరేట్, టీఎస్‌పీఎస్‌సీ మాజీ సభ్యురాలు కోట్ల అరుణకుమారి పటేల్ సూచించారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలోని నిమ్మల గార్డెన్స్‌లో ఆదివారం తెలంగాణ మున్నూరుకాపు ప్రభుత్వ ఉద్యోగులు,విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఉద్యోగ రంగంతో పాటు విద్య, వ్యాపార, రాజకీయ రంగాల్లో రాణించాలన్నారు. అనంతరం మహిళా ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా వైద్య కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ శృతి పటేల్, గంధం అసిస్టెంట్ సిటీ ప్లానర్ నారా దీప్తి పటేల్, హైకోర్టు న్యాయమూర్తి రేలారే గంగా, స్వాతి, ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాల శ్రీనివాస్, ఏనుగుల సత్యనారాయణ పటేల్, ప్రధాన కార్యదర్శి ఇట్యాల వెంకట కిషన్ పటేల్, మామిడి రమేశ్ పటేల్ పాల్గొన్నారు. కో ఆర్డినేటర్లుగా నేతి మంగమ్మ పటేల్, తోకల సుధారాణి వ్యవహరించారు.

మాట్లాడుతున్న జాయింట్ కలెక్టరేట్, టీఎస్‌పీఎస్‌సీ మాజీ సభ్యురాలు కోట్ల అరుణకుమారి

మహిళా కార్పొరేటర్లకు, ఉద్యోగులకు సన్మానం

బోడుప్పల్, మార్చి10: అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా బోడుప్పల్ నగరపాలక సంస్థ మహిళా కార్పొరేటర్లు, ఉద్యోగులను ఆదివారం మేయర్ బుచ్చి రెడ్డి, కమిషనర్ రామలింగం సన్మానించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీరవిగౌడ్, కార్పొరేటర్లు, మహిళా ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్రికెట్ విజేతలకు షీల్డులు అందజేత

రామంతాపూర్,మార్చి 10: శివరాత్రి సందర్భంగా చిలుకానగర్‌లో కాంగ్రెస్ నాయకులు ములుకల పల్లి రాజేశ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో గెలుపొందిన జట్టుకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ములకల పల్లి రాజేశ్ ముదిరాజ్ షీల్డులను ఆదివారం అందజేశారు. ధుర్యోధన అండ్ టీంకు రూ.20 వేల నగదు, రెండోబహుమతి చందు తండర్ టీం కు రూ.10 వేలు, మూడో బహుమతి రెబల్ ప్రశాంత్ టీంకు రూ. 3 వేలు, నాలుగో బహుమతి షైనింగ్ స్టార్ అండ్ టీం కు రూ.3వేలు అందజేశారు.

జాతీయ సమైక్యత సదస్సుకు ప్రొఫెసర్ డాక్టర్ జీఎన్ జగన్

జాతీయ సమైక్యత సదస్సుకు బయలుదేరిన డాక్టర్.జీఎన్ జగన్, విద్యార్థులు

నేరేడ్‌మెట్, మార్చి 10: హర్యానాలో జరుగనున్న జాతీయ సమైక్యత సదస్సుకు తెలంగాణ కాంటిజెంట్ లీడర్‌గా మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జీఎన్ జగన్ నాయకత్వంలో బయలు దేరారు. ఈనెల 12 నుంచి 18వ తేదీ వరకు జరుగనున్న జాతీయ సమైక్యత సదస్సుకు దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాలనుంచి వివిధ యూనివర్సిటీల విద్యార్థులు పాల్గొంటున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పదిమంది విద్యార్థులు పాల్గొంటున్నారని తెలిపారు.

బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటాం..

సత్యనారాయణను పరామర్శిస్తున్న ఎంబీసీ మాజీ చైర్మన్ శ్రీధర్

మల్కాజిగిరి, మార్చి 10: బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ అన్నారు. ఆదివారం మచ్చ బొల్లారం కౌకుర్‌లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు సత్యనారాయణను ఎంబీసీ మాజీ చైర్మన్ పరామర్శించారు.

భక్తులకు పండ్లు పంపిణీ

జూబ్లీహిల్స్,మార్చి10: సమాజానికి తమవంతు బాధ్యతగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని డిల్లీ పబ్లిక్ స్కూల్స్ సీఈఓ మల్క యశస్వి పేర్కొన్నారు. పల్లవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాజకీయాలకతీతంగా సామాజిక సేవలను మరింత విస్తృతం చేయనున్నట్లు తెలిపారు. ఆదివారం డిల్లీ పబ్లిక్ స్కూల్, పల్లవి స్కూల్ సహకారంతో కీసరగుట్ట జాతరను సందర్శించిన భక్తులకు 10 వేల పండ్ల కిట్స్, 1 లక్ష వాటర్ బాటిల్స్ పంపిణీ కార్యక్రమాన్నిప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు, పేద యువతకు స్కిల్ డెవలప్‌మెంట్‌లో ఉచిత శిక్షణ ఇచ్చి ప్రోత్సహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు.